# విజయం
పేజీలు : 08
అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



గురువారం /జులై 06 / 2023
https://vijayamdaily.com





# పండితాపురంలో టెన్షన్.. టెన్షన్

## కొనసాగుతున్న ఉత్కంఠ

- గ్రామంలో 144 సెక్షన్ అమలు
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు
- గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాతా మధు

కామేపల్లి/పండితాపురం, జులై5 (విజయం న్యూస్): ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో టెన్షన్ వాతావరణ నెలకొంది. మంగళవారం కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల నడుమ ఘర్షణ చోటు చేసుకోగా, ఈ ఘటనలు ఇరుపార్టీలకు సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఖమ్మం ప్రభుత్వం, ప్రవేట్ ఆసుపత్రికి

➤ వివరాలు 02లో..

## మంత్రి పువ్వాడ అధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా..

- జూలై 7 నుండి సెప్టెంబర్ 23వరకు ధరకాస్తు
- మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు..
- లైసెన్స్ ఫీజ్‌ను భరించనున్న పువ్వాడ ఫౌండేషన్
- విలేకరుల సమావేశంలో మేయర్, సుడా చైర్మన్, ఆర్టీఓ..

➤ వివరాలు 03లో..

## న్యూఢిల్లీలో జిల్లా ప్రజా ప్రతినిధులు

- స్టడీ టూర్‌లో జెట్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు
- నామ నిర్దేశకత్వంలో ఈ నెల 8 వరకు విజ్ఞాన విహార యాత్ర
- పలు చారిత్రక ప్రదేశాల సందర్శన
- ప్రజా ప్రతినిధులకు ఎంపీ నామ నాగేశ్వరరావు ఆతిధ్యం



➤ వివరాలు 04లో..

న్యూఢిల్లీ / ఖమ్మం, జూలై 05 (విజయం న్యూస్):

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆహ్వానం మేరకు ఖమ్మం, పాలేరు,మధిర నియోజక వర్గాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ జెట్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు , ఎంపీపీ లు స్టడీ టూర్‌లో భాగంగా మంగళవారం న్యూఢిల్లీ చేరుకున్నారు.ఈ సందర్భంగా వారంతా నామ నాగేశ్వరరావు గౌరవ ఆతిద్యాన్ని స్వీకరించారు. వీరంతా నామ నాగేశ్వరరావు నిర్దేశకత్వంలో ఈ నెల 8వ తేదీ వరకు జరిగే విజ్ఞాన విహార యాత్రలో భాగంగా న్యూఢిల్లీలో పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించి, విజ్ఞానాన్ని సముపార్జించనున్నారు. అక్షరధామం, ఇండియా గేట్, పార్లమెంట్ భవనం, ఆగ్రా లోని తాజ్ మహల్, తదితర చారిత్రక ప్రదేశాలను సందర్శించి ,విజ్ఞానాన్ని గడిస్తారు.



# వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోండి

## జిల్లాలో సీజనల్ జ్వరాలుపై నజర్ ప్రకటించాలని

## సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన కలెక్టర్

ఖమ్మం, జూలై 5(విజయం న్యూస్):

వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు ప్రధానమని, తదనుగుణంగా జిల్లాలో డెంగ్యూ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం టిటిడిసి సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, శాఖ, అనుబంధ శాఖల అధికారులతో డెంగ్యూ నియంత్రణ ముందస్తు చర్యల సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. గతంలో నమోదైన కేసులపై సమీక్షించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గత రెండు మూడు సంవత్సరాలుగా కేసులు అధికంగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం 3919 నమూనాలు డెంగ్యూ పరీక్షలు చేపట్టగా,

➤ వివరాలు 02లో..

# పండితాపురంలో టెన్షన్ టెన్షన్

**మొదటి పేజీ తరువాయి..**

తరలించగా కొందరికి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. దీంతో పండితాపురం గ్రామంలో టెన్షన్ వాతావరణ నెలకొంది. ఏం క్షణాన ఏం జరుగుతుందో అన్న భయం ప్రజలను వెంటాడుతోంది. ఈ సంఘటనలో ఎవర్ని అరెస్ట్ చేస్తారా..? అనే ఉత్కంఠ నెలకొంది. ప్రజలు బిక్కుమంటున్నారు. పోలీసులు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త మంగళవారం సాయంత్రం నుంచి 144 సెక్షన్ అమలు చేశారు. ఖమ్మం రూరల్ ఏసిపి బసవ రెడ్డి ఆధ్వర్యంలో పండితాపురం గ్రామంలో ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించారు. ఎస్సైలు, సిఐలు, కానిస్టేబుల్ తో అక్కడే గస్తీ కాస్తున్నారు. గ్రామంలో పోలీస్ వాహనాలతో తిరుగుతూ గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



## ప్రశాంతంగా ఉన్న పండితాపురం

కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నడుమ ఘర్షణ జరిగిన అనంతరం గ్రామంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పండితాపురం గ్రామం ప్రశాంత వాతావరణంలోకి వెళ్ళింది. పోలీసులు గ్రామంలో పర్యటించడంతో ఎలాంటి చిన్న సంఘటన లేకుండా సాదాసీదాగా ప్రశాంతంగా ఉంది. అయితే 144 సెక్షన్ అమలు చేయడంతో ప్రతి బుధవారం జరిగే వారాంతపు సంతకు అధికారులు సెలవు ప్రకటించడంతో సంత ఆవరణ మొత్తం వెలవెల పోయింది. ప్రతి బుధవారం క్రయవిక్రయదారులతో, ప్రజలు, పశువులు, జీవాలతో, చిరు వ్యాపారాలతో కలకలలాడే పండితాపురం గ్రామం చాలా ప్రశాంత వాతావరణంలోకి వెళ్ళింది. వ్యాపారుల అరుపులు క్రయవిక్రయదారుల అరుపులతో ప్రతి బుధవారం సందడిగా కనిపించే పండితాపురం సంత వెలవెల పోయింది. ఈగలు, దోమల అరుపుల మినహా అక్కడ ఎలాంటి శబ్దాలు కల్పించలేదు. మనుషులు తిరగలేదు. అయితే సంత బంద్ ఉన్నట్లుగా సమాచారం తెలియని కొంతమంది వ్యాపారులు రైతులు ప్రజలు జీవాలు, ఆవులు, చిరు వ్యాపారులు రావడంతో సంతకు రావడంతో పండితాపురం గ్రామానికి సుమారు కిలోమీటర్ల దూరంలో బూడిదపాడు పండితాపురం మధ్యలో నడిరోడ్డుపై సంతను అనధికారికంగా నడిపించారు అమలు చేస్తున్నప్పటికీ ఆ విషయం తెలియక చాలామంది సంతకు రావడం అక్కడ విషయం తెలుసుకొని కిలోమీటర్ దూరంపాటు నడిచి వెళ్లి అక్కడ జీవాలు, గోవులను కొనుగోలు చేశారు.

## రాజకీయ లబ్ధి కోసమే దాడులు

రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడికి పాల్పడుతున్నారని తెలంగాణ రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గుండాల వికృతచేష్టలలో తీవ్రంగా గాయపడిన పండితాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను బుధవారం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో పరామర్శించిన తెలంగాణ రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను వారు కోరారు. ఈ సందర్భంగా వారు బాధితులలో మాట్లాడుతూ జరిగిన సంఘటన వివరాలు తెలుసుకున్నారు. అవాంఛనీయ సంఘటనకు ప్రధాన కారకులైన కాంగ్రెస్ పార్టీ గుండాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసం బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకమై గొడవలు, విద్వాంసాలు సృష్టించే ప్రయత్నం చేయడం విచారకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కామేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోండి

**మొదటి పేజీ తరువాయి..**

18 పాజిటివ్ కేసులు వచ్చినట్లు ఆయన తెలిపారు. పల్లె, బస్తీ దవాఖానాల వైద్యులు, హెల్త్ సూపర్వైజర్లు, వైద్య సిబ్బందికి శిక్షణా కార్యక్రమం చేపట్టి, డెంగ్యూ కేసులకు వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, దీంతో ప్రధాన ఆస్పత్రిపై వత్తిడి తగ్గుతుందని అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి, ఎంపిడిఓ లు మండల స్థాయిలో వర్క్ షాప్ లు నిర్వహించి, ఎంపిపి, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలన్నారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు ఎక్కువగా చేపట్టాలని, గుర్తించిన పాజిటివ్ కేసులకు మెరుగైన వైద్యం అందించి, వ్యాప్తి చెందకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. జూలై మాసంలో 10 వేల పరీక్షలు చేపట్టేలా కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, డెంగ్యూ పట్ల చైతన్యం తేవాలన్నారు. ప్రధానంగా నీటి నిల్వలు లేకుండా చూడడం ద్వారా డెంగ్యూ ను పూర్తిగా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో డ్రైడే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని, మున్సిపాలిటీ పరిధిలో కార్పొరేటర్లు, పంచాయతీ పరిధిలో సర్పంచులు, వార్డ్ మెంబర్ లను భాగస్వాములు చేసి ఇంటితోపాటు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్య పరచాలని కలెక్టర్ అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం డ్రైడే తప్పనిసరిగా చేపట్టాలని ఆయన అన్నారు. మంగళ, శుక్రవారాల్లో అర్బన్, రూరల్ ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని, ఆదివారం ఇండ్ల వద్ద డ్రై డే చేపట్టేలా విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో ఆశావర్కర్లు, మున్సిపాలిటీలలో మెప్మా ఆర్పి లు ప్రతి ఇంటికి వెళ్లి ఇళ్లలో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. అర్బన్ ప్రాంతాలతో పాటు గ్రామాలలోని టైర్ల పంచర్ షాపులు, స్క్రాప్ దుకాణాల జాబితాను సిద్ధం చేసి, పరిశుభ్రత పాటించుటకు, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని నోటీసులు ఇవ్వాలని, నిబంధనలు పాటించని షాపుల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా గ్రామాలలో నీటి నిల్వలను తొలగించాలని, నీటి నిల్వలలో ఆయిల్ బాల్స్, గంబూషియ చేప పిల్లలను వదలాలని, యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ పనులు ముమ్మరంగా జరగాలని, పారిశుధ్య పనులు, మురుగు కాలువల పూడికతీత పనులు నిరంతరాయంగా కొనసాగాలని ఆయన తెలిపారు. నీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు క్లోరినేషన్ చేయాలని, దీనికి లాగ్ బుక్ నిర్వహించాలని ఆయన అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారు వర్కర్లు, హాస్టల్ కుక్ లకు టైఫాయిడ్ పరీక్షలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, ఏ.ఎన్.ఎంలు సమన్వయంతో సబ్ సెంటర్ల ద్వారా పారిశుధ్య ఆరోగ్య పరిరక్షణ చర్యలు పటిష్ఠంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని, పాఠశాలలు, కార్యాలయాల్లో ప్రతిఒక్కరికి అందేలా పటిష్ట కార్యాచరణ చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోఆర్డినేటర్ డా. రాజేంద్ర కుమార్ సింగ్ మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, బోధకాలు నివారణ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.



కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ చే డ్రై డే, డెంగ్యూ నివారణ విషయమై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ బి. మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వర రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ విద్యాచందన, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం మునిసిపల్ సహాయ కమీషనర్ మల్లీశ్వరి, జిల్లా సర్వేలేన్స్ అధికారి డా. సైదులు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో జిల్లా ప్రజా ప్రతినిధులు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ విజ్ఞాన విహార యాత్రలో కూసుమంచి జెట్పీటీసీ ఇంటూరి బేబి, ఇంటూరి శేఖర్, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఎంపీపీ బెల్లం ఉమా, ఖమ్మం రూరల్ జెట్పీటీసీ యండపల్లి వరప్రసాద్, యండపల్లి సింధు, నేలకొండపల్లి జెట్పీటీసీ మరికంటి ధనలక్ష్మీ, మరికంటి రేనుబాబు, రఘునాధపాలెం జెట్పీటీసీ మాలోత్ ప్రియాంక, మాలోత్ రాజా, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య , చింతకాని జెట్పీటీసీ పరసగాని తిరుపతి కిషోర్, మధిర మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, ముదిగొండ జెట్పీటీసీ పసుపులేటి దుర్గ, పసుపులేటి వెంకటేశ్వర్లు, బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, ఎర్రుపాలెం మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాశబోయిన వీరన్న, ఖమ్మం రూరల్ మండలం నుంచి గూడ సంజీవ్ రెడ్డి ఉన్నారు.

## ఎంపీ నామ ఔదార్యం..

నామ నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న నాటి నుంచి జిల్లాకు చెందిన వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులను, ప్రముఖులను తదితరులను పెద్ద ఎత్తున న్యూఢిల్లీ తీసికెళ్ళి, వారికి పలు చారిత్రక ప్రదేశాలను సొంత ఖర్చుతో చూపించి, విజ్ఞానం కలిగించడం విశేషం. ఏ నాయకుడుకు రాని వినూత్న ఆలోచన ఇది. ఇప్పటి వరకు వేలాది మందిని న్యూఢిల్లీ తీసికెళ్లిన చరిత్ర నామాది. ఎంపీ నామ సొంత ఖర్చుతో విజ్ఞాన విహార యాత్ర ఏర్పాటు చేయడం పట్ల ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి, ఎంపీ నామ నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.



## ఆశల మొలకలు..

**ఏన్కూరు జూలై 5 (విజయం న్యూస్)**

మండలంలోని పలు గ్రామాల్లో నాటిన పత్తి విత్తనాలు మొలకెత్తుతున్నాయి. గత కొన్ని రోజుల నుంచి వర్షాలు లేక కొన్నిచోట్ల పత్తి విత్తనాలు మొలకెత్తలేదు. మరి కొన్ని చోట్ల విత్తనాలు మొలకెత్తాయి. అడపా, దడప వర్షాలు కురుస్తుండటంతో మొలకలు ప్రాణం పోసుకున్నాయి. గత ఏడాది సుమారు 13 వేల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, ఈ ఏడాది కూడా అదే విస్తీర్ణంలో పత్తి సాగు చేశారు. ప్రస్తుతం రైతులు వర్షాలమీద ఆధారపడి ఉన్నారు



## మిషన్ భగీరథ నీళ్లు లేక ఇక్కట్లు

**ఏన్కూరు జులై 5(విజయం న్యూస్)**

మిషన్ భగీరథ నీళ్లు రాక పలు గ్రామాల ప్రజలకు ఇబ్బంది పడుతున్నారు. టీయల్ పేట నుంచి రాజలింగాల వైపు వెళ్లే మిషన్ భగీరథ పైప్ లైన్ లీకు కావడంతో సరఫరా నిలిపివేశారు. దీంతో పలు గ్రామాలకు నీటి సరఫరా మూడు రోజులుగా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది మరమ్మత్తు పనులు చేయిస్తున్నారు. నాలుగో రోజు అయిన గురువారం కూడా భగీరథ నీరు రావడం ప్రశ్నార్థకంగానే మారింది. త్వరగా పనులు పూర్తి చేసి నీటి సరఫరా పనులు పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

# పార్టీ బలోపేతం కోసం యువకులు సైనికులవ్వాలి

### వైరా నియోజకవర్గం స్థాయి యూత్ జోడో బూత్ జోడో సమీక్షా సమావేశం

### ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**(వైరా-విజయం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యువకులందరూ పార్టీ సైనికులవాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గం కేంద్రంలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ అధ్వర్యంలో బూత్ జోడో యూత్ జోడో సమీక్షా సమావేశం జరిగింది. ఇండియన్ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మక బూత్ లేవల్ యువజన కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికలకు బూత్ స్థాయి లో సన్నద్ధం కావాలని యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని తీసుకొచ్చింది దాంట్లో భాగంగా వైరా నియోజకవర్గంలో అనేక బూత్ లలో ఈ కార్యక్రమంన్ని నిర్వహించడం జరిగింది. పూర్తి స్థాయిలో అన్ని బూత్ లలో నిర్వహించాలని ఇండియన్ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ వైజ్ గా కో-ఆర్డినేటర్స్ ని నియమించింది. దాంట్లో భాగంగా నియోజకవర్గంలో బూత్ జోడో యూత్ జోడో కార్యక్రమాన్ని ఇక ఉధృతం చేయాలని సూచించారు. దాంట్లో భాగంగా వైరా నియోజకవర్గంలో బూత్ స్థాయి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూలి... జిల్లాలో యూత్ బలోపేతం చేయడానికి ఎల్లవేళల కృషిచేస్తామని అన్నారు అదే విధంగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ చేపట్టిన బూత్ స్థాయి లో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయడానికి యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని తిసురవడం కాంగ్రెస్ పార్టీ కి ఇది చాలా ముఖ్యమని అన్నారు యూత్ పిల్లలు బూత్ లేవాలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తిసురవలని దేశంలో నరేంద్ర మోడీనీ రాష్ట్రం లో కెసిఆర్ నీ ఇంటికి పంపే బుహాత్రమైన కార్యక్రమం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ఉధృతం అయ్యే విధంగా కార్యాచరణ తీసుకుంటామని అన్నారు. పీసీసీ సభ్యులు రాందాస్ నాయక్ మాట్లాడుతూ...యూత్ కాంగ్రెస్ పార్టీకి పిల్లర్ లాంటి వాళ్ళని, మీరు యూత్ కాంగ్రెస్ ద్వారా ఎటువంటి కార్యక్రమం తీసుకున్న వెన్నంట్టే ఉండి యూత్ కాంగ్రెస్ బలోపేతంకు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఏదైతే యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం వున్నదో ఆ కార్యక్రమాన్ని నియోజవర్గంలో పిసిసి సభ్యునికిగా పూర్తి స్థాయిలో అయ్యేవరకు నా సహకారం వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఎన్కూర్ మండల కో ఆర్డినేటర్ యంద్రాతి సాయిరోహిత్, నియోజవర్గ యూత్ నాయకులు పతంగి నగేష్, వైరా పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర గోపి, కొణిజర్ల యూత్ కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్ ,తాటి వెంకటి, నవీన్, తోటకూర వీరబాబు, కోసూరి సాయి,నాగరాజు, నియోజవర్గం యువజన కాంగ్రెస్ శ్రేణులు హాజరైనారు. అదేవిధంగా వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేకర్ గౌడ్, పాలేటి నరసింహరావు, పనితి శ్రీను, అది ఆనందరావు, గుగులోతూ రాము వేల్పుల భారత్, చామకురి వెంకటేష్, దరవత్ నవీన్, దరవత్ శ్రీరాములు, వెంకటసాయి, స్టాలిన్, లక్కీ, చారి, వెరుగు వెంకటి, నారపోగు రవి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం కాంగ్రెస్ మండల అధ్యక్షుడి వ్యవహార శైలిపై అసంతృప్తి

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడి మార్చాలని డిమాండ్

**(తిరుమలాయపాలెం-విజయం న్యూస్)**

జులై రెండున ఖమ్మంలో జరిగిన సభకు ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరుకాగా జన గర్జన సభలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీలో చేరటం, పీపుల్స్ పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించిన జన గర్జన సభకు లక్షలాదిగా వచ్చిన జనసంద్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల నాయకులు ఉన్నం రాజశేఖర్, జూలకంటి సాగర్ రెడ్డి, పోట్ల కిరణ్, ఎంపిటిసి బానోతు పాపా నాయక్ సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని కానీ కొందరి నాయకులు వల్ల పార్టీ దెబ్బతింటుందని వారు ఆయన ఆవేదన వ్యక్తం



చేశారు. మండలంలో ఉన్న మండల అధ్యక్షులు అందర్నీ కలుపుకొని పోవటం లేదని, ఖమ్మంలో జరిగిన బహిరంగ సభకు మాకు ఎలాంటి సమాచారం లేదని ఎప్పటినుండో కాంగ్రెస్ ఎదుగుదల కోసం పార్టీలో ఎన్ని అవంతరాలు వచ్చినా ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీని వదలలేదని వారన్నారు. జిల్లా అధ్యక్షులు వెంటనే స్పందించి మండలంలో నూతన కమిటీలు వేసి మండల అధ్యక్షుడు ఎన్నుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో పత్తి నాగేశ్వరావు కిసాన్ మండల అధ్యక్షులు భాజ సత్యనారాయణ బచ్చోడు ఎంపీటీసీ బానోత్ పాపా నాయక్ ఎన్ఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ బచ్చోడు కాంగ్రెస్ నాయకులు వెన్నబోయిన రమణ, జల్లేపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న, నాయకులు బత్తుల రమేష్ దేవేందర్ శంకర్ పాలేరు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిడమర్తి రవి, కాంగ్రెస్ నాయకులు రాము, ఎన్ హనుమంతు, శ్రీను, ఉపేందర్, నగేష్, శ్రీకాంత్, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాల పంపిణీ

## పోడు పట్టాల పంపిణీతో పోడు రైతులలో ఆనందం

## తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చిన సీఎం కేసీఆర్ వెంట మనమందరం నడవాలి

## 1593 మంది రైతులకు గాను, 4793 ఎకరాలకు సంబంధించిన పోడు పట్టాలు పంపిణీ చేసిన రేగా కాంతారావు

**బూర్గంపహాడ్, జూలై 05(విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు గల ప్రాంగణ నందు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని 11 గ్రామపంచాయతీలో చెందిన 1593 మంది రైతులకు గాను 4793 ఎకరాలకు సంబంధించిన పోడు భూముల పట్టాలను ప్రజా ప్రతినిధులతో కలిసి వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీతో ఇక గిరిజనులకే పోడు భూములపై పూర్తి హక్కులు లభించాయని ఆయన అన్నారు. బిక్కుబిక్కుమంటూ పంట పండించే దుస్థితి దూరమైంది అన్నారు పట్టాల పంపిణీతో యాజమాను లు గా మారిన గిరిజనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ధైర్యంగా పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కలిగిన ఆనందం.



ప్రస్తుతం గిరిజన రైతులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంతో అంతే సంతోషం కలిగింది అన్నారు, పట్టాల పంపిణీతో రైతుబంధు రైతు బీమా బ్యాంకు ద్వారా వచ్చే లోన్లు పొందవచ్చని తెలిపారు. పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు లబ్ధి చేకూర్చాలనే తపనతో సీఎం కేసీఆర్ పట్టాల పంపిణీ చేపట్టారని అన్నారు. పోడు భూములలో వ్యవసాయం సాగు చేసుకుంటున్న గిరిజనలకు శాశ్వత పరిష్కారం చూపేదందుకు పట్టాలను అందజేస్తున్నామని తెలిపారు. పోడు పట్టాలు పంపిణీ చేసి గిరిజనుల దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు రైతులకు పట్టాలి ఇవ్వడంతో పాటు కేసులు ఎత్తేసామని రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్ కూడా సరఫరా చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ నుంచి అశ్వరావుపేట ప్రధానంగా ఉన్న పోడు భూము సమస్యలపై నాడు సీఎం కేసీఆర్ మాట ఇచ్చారని నేడు పోడు భూములు పట్టాలి ఇచ్చి మాట నిలబెట్టుకున్నాడని ఆయన అన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం ఆనాడు జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేయగా తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కొమరం భీం ఆశయాలు నెరవేరుస్తున్నారని అన్నారు, గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆదివాసి పండగలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.



## తల్లాడలో ప్రారంభమైన సామాజిక తనిఖీ ప్రక్రియ

### 2019-2023 వార్షిక వ్యయాలపై తనిఖీ నిర్వహణ

### పారదర్శకంగానూ జరగాలని ఎంపీపీ సూచన

**తల్లాడ జులై 05 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2019-2023 వార్షికాలకు సంబంధించి సుమారు 18.0 లక్షల రూపాయల వ్యయంతో కూడిన వివిధ రకాల పనులపై వాటికి చెల్లించిన వేతనాలపై సామాజిక తనిఖీ నిర్వహణ జరుగుతుందని ఏపీవో కోటయ్య తెలియజేశారు. ఈ సామాజిక తనిఖీ ప్రక్రియ స్టేట్ రిసోర్స్ పర్సన్ వెంకన్న నేతృత్వంలో జరుగుతుందని సుమారు 15 మంది డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొంటారని, ఈ తనిఖీ బృందాలు రేపటినుండి అనగా 06-07-2023 నుండి గ్రామాలలో ప్రజల సమక్షంలో 10 రోజులు పాటు తనిఖీలు చేపడతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఎంపీడీవో రవీంద్రారెడ్డి హాజరై కార్యక్రమ ప్రక్రియ గురించి వివరించారు. తనిఖీ విధానం ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఉండాలని అంతేకాకుండా సమగ్రంగాను, పారదర్శకంగానూ ఉండాలని అందుకు తనిఖీ అధికారులు, మండల పరిషత్ అధికారులు,ప్రజలు భాగస్వామ్యంతో సజావుగా జరగాలని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించి మండలాభివృద్ధిలో భాగస్వాములవ్వాలని ఈ సందర్భంగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి, సామాజిక తనిఖీ ఎస్ఆర్పి వెంకన్న, ఏపీవో కోటయ్య, డిఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

# రూపురేఖలు మారనున్న ఏన్కూరు

**ఏన్కూరు జులై 5 (విజయం న్యూస్)**

మండల కేంద్రమైన ఏన్కూరు రూపు రేఖలు కొద్ది నెలల్లోనే మారనున్నాయి. వైరాతో పాటు ఏన్కూరు కు సుమారు 15 కోట్ల వ్యయంతో డ్రైనేజీల నిర్మాణం,, ప్రధాన రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ తదితర పనులు జరగనున్నాయి. వీటికి సంబంధించిన ప్రతిపాదనలను త్వరితగతిన తయారు చేసి పంపించాలని ఆర్ అండ్ బీ శాఖ విభాగం చీఫ్ ఇంజ నీర్ మోహన్ నాయక్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు ఆయన వైరాలో చేపట్టను న్న అభివృద్ధి పనులను పరిశీలిం చారు. వైరాలో 12 కోట్లతో ఏన్కూరు లో 3 కోట్ల రూపాయ లతో డ్రైనేజీల నిర్మాణం, రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ఏర్పాటు చేయనున్నారు. ఏన్కూరు ప్రధాన సెంటర్లో కూడా పలు మార్పులు



చేయనున్నారు. వీటికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరగా పంపించాలని, పనులు కూడా త్వరలో చేపట్టడం జరుగుతుందని సిఈ మోహన్ నాయక్ తెలిపారు. సిఈ వెంట ఎస్ ఈ లక్ష్మణ్ ఈఈ శ్యాం ప్రసాద్, డిఈ దేవికా చౌహాన్ తదితరులు ఉన్నారు.

# జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఉన్నతంగా ఎదగాలి

### - అమెరికాలో ఓహియో యూనివర్సిటీలో ఎంఎస్ అడ్మిషన్ పొందిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్

**ఖమ్మం, జూలై 5(విజయం న్యూస్):**

జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. అమెరికా లోని ఓహియో యూనివర్సిటీలో ఎంఎస్ అడ్మిషన్ పొందిన కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురానికి చెందిన నాగళ్ల శివను టిటిడిసి సమావేశ మందిరంలో కలెక్టర్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నతనంలోనే అమ్మను కోల్పోయిన శివ, మరో పెళ్లితో నాన్న దూరం కావడంతో శివ, అతని చెల్లి ఉమల బాధ్యతను వృద్దాప్యంలో ఉన్న తాతా, అమ్మమ్మలు తీసుకోగా, వారు 2019లో కరోనాతో కాలం చేశారన్నారు. సామినేని ఫౌండేషన్, తానా ఫౌండేషన్ సహకారంతో రవి సామినేని చేయూత ఇచ్చి, ధైర్యం చెప్పగా, శివ అమెరికాలో ఎంఎస్ స్థాయికి ఎదిగాదన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం నగర పాలక



సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం నగర పాలక సంస్థ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, ఎన్నారై ఫౌండేషన్ బాధ్యులు బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, వాసిరెడ్డి అర్జున్ రావు, బత్తుల సుధాకర్ తదితరులు ఉన్నారు.